క్లుప్తంగా

అర్హులందరికీ పోడు పట్టాలు



పట్టాలు అందజేస్తున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడ : అర్హులైన గిరిజన రైతులందరికీ పోడు పట్టాలు అందజేస్తామని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. శనివారం మండలంలోని అవంతీపురం మార్కెట్‌యార్డులో జాలుబాయితండాలోని 26మంది గిరిజన రైతులకు పోడు పట్టాలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పోడు పట్టాలు రాని వారు తిరిగి దరఖాస్తు చేసుకుంటే వాటిని పరిశీలించి సర్వే చేయించి పట్టాలు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఆర్డీవో చెన్నయ్య, తహసీల్దార్ అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

ముత్తయ్య మృతి తీరని లోటు

డిండి : మండల పరిధిలోని కుందుకూర్ గ్రామానికి చెందిన నారిమళ్ల ముత్తయ్య మృతి తీరని లోటని బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ కుమార్ అన్నారు. శనివారం ఆయన మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట టీవీఎస్‌రెడ్డి, జనార్దన్‌రావు, సంజీవ, సూరి, రవి, అంతయ్య, భాస్కర్, సైదులు పాల్గొన్నారు.

రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలి

తిరుమలగిరి(నాగార్జునసాగర్): జూన్ 18, 2023 నాటికి కొత్త పట్టాదార్, పోడు భూముల పాసుపుస్తకాలు ఉన్న వారు రైతు బీమా పథకానికి దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి ఎర్రంశెట్టి జానకిరాములు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో రైతు బీమా పథకానికి దరఖాస్తు చేసుకోని నామిని ఏదైనా కారణాల చేత మరణించినట్లయితే మార్పులు, చేర్పులు చేసుకోవడానికి అవకాశం ఉన్నట్లు తెలిపారు. దరఖాస్తు ఫారం, రైతు పట్టాదార్ పాసుపుస్తకం, రైతు ఆధార్ కార్డు, నామిని ఆధార్‌కార్డు జిరాక్స్‌లతో స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయంలో అందజేయాలని సూచించారు.

కుక్కల దాడిలో మేకలు మృతి

చింతపల్లి : మండల పరిధిలోని కుర్రంపల్లి గ్రామంలో శనివారం కుక్కల దాడిలో మూడు మేకలు మృతి చెందాయి. గ్రామానికి చెందిన పాలారి సత్తయ్య తన ఇంటి సమీపంలో మేకలను కట్టేయగా వీధి కుక్కలు దాడి చేయడంతో మూడు మేకలు మృత్యువాతపడ్డాయి. గ్రామంలో ఉన్న కుక్కలను నియంత్రించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

అవకతవకలు జరగకుండా చర్యలు తీసుకోవాలి

దేవరకొండ : బీసీ రుణాల ఎంపికలో అవినీతి, అవకతవకలు జరగకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి చింతపల్లి శ్రీనివాస్‌గౌడ్ శనివారం ఒక ప్రకటనలో అధికారులను కోరారు. బీసీ రుణాల ఎంపిక ప్రక్రియలో రాజకీయ ప్రమేయం లేకుండా అర్హులైన బీసీ లకు లబ్ధి చేకూరే విధంగా సంబంధిత అధికారులు చొరవ చూపాలని ఆయన కోరారు. బీసీ రుణాల ఎంపిక ప్రక్రియలో అవకతవకలు జరిగితే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని ఆయన హెచ్చరించారు.

పాపిరెడ్డి మృతి బాధాకరం

చింతపల్లి : మండలంలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాపిరెడ్డి మరణం బాధాకరమని దేవరకొండ మాజీ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. శనివారం ఆయన మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాపిరెడ్డి మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోట న్నారు. నివాళులర్పించిన వారిలో డీసీసీ ఉపాధ్యక్షుడు సంజీవరెడ్డి, ఎంపీపీ భవానిపవన్‌కుమార్, మండల పార్టీ అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం, వెంకటనర్సింహారెడ్డి, పురుషోత్తంరెడ్డి, యాదగిరి, హరినాయక్, జంగయ్య, భాస్కర్, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

చెత్త సేకరించిన వార్డు సభ్యుడు



చెత్తను సేకరిస్తున్న వార్డు సభ్యుడు

కొండమల్లేపల్లి : రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా కొండమల్లేపల్లిలో గ్రామపంచాయతీ కార్మికులు సమ్మెకు దిగారు. పది రోజులుగా సమ్మె చేస్తుండడంతో ఎక్కడి చెత్త అక్కడ పేరుకుపోయింది. దీంతో ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తి మేరకు స్పందించిన ఏడో వార్డు మెంబర్ గమ్మడవెల్లి జనార్దన్ తానే స్వయంగా డ్రైవర్‌గా బండిని నడిపి ఇంటింటి నుంచి చెత్తను సేకరించారు.

ఇళ్లను క్రమబద్ధీకరించరూ..!

- ప్రభుత్వాన్ని వేడుకుంటున్న దరఖాస్తుదారులు
- ఏళ్ల నుంచి ఉంటున్నా ఆధారం చూపించడంలో పలువురికి ఇబ్బందులు
- 2020, జూన్ 2 కంటే ముందున్న వారు అర్హులు

నాగార్జునసాగర్ : నందికొండ మున్సిపాలిటీలో రాష్ట్ర ప్రభుత్వం 58, 59 జీఓ కింద ఇళ్ల క్రమబద్ధీకరణకు అవకాశం కల్పించింది. అయితే ఇచ్చిన గడువు కంటే ముందు ఆ ఇళ్లలో నివాసితులుగా ఉన్నట్లు చూపించేందుకు ఆధారాలు సరిగా లేక పోవడంతో పలువురు ఇబ్బందులు పడుతున్నారు. అయితే అర్హులై ఉండి దరఖాస్తు చేసుకున్న వారందరి ఇళ్లను క్రమబద్ధీకరించాలని ఆ ఇళ్ల నివాసితులందరూ కోరుతున్నారు. సాగర్ ప్రాజెక్టు నిర్మాణ సమయంలో బతుకు దెరువు కోసం ఉద్యోగాలు, కాంట్రాక్టు పనులు, కూలీ పనులు చిన్నచిన్న వ్యాపారాలు చేస్తూ జీవించేందుకు పలు ప్రాంతాల నుంచి ఇక్కడకు వచ్చారు. వారు నివాసముండేందుకు ఆనాటి ప్రభుత్వం తాత్కాలికంగా కొన్ని ఇళ్లను నిర్మించింది. ఆ ఇళ్లలోనే ఉంటూ ప్రాజెక్టు పనులను పూర్తి చేశారు. ప్రాజెక్టు పూర్తి అయిన తర్వాత మరో చోటకు వెళ్లలేక ఇక్కడే ఉండి పోయారు. వారి పిల్లలు ఇక్కడే స్థిర పడ్డారు. ప్రభుత్వం నిర్మించిన క్వార్టర్లు కాలాతీతం కావడంతో మనుషులు లేనివి కూలిపోయాయి. అందులో జీవిస్తూ ఎన్నెస్పీకి అద్దెలు చెల్లిస్తూ సొంతంగా మరమ్మతులు చేసుకున్న ఇళ్లు ఉన్నాయి. కొంతమంది ధైర్యంగా వాటిని కూలగొట్టి వాటి స్థానంలో ఇళ్ల నిర్మాణం చేసుకున్నారు.మరికొంత మంది స్థలాలను ఆక్రమించుకొని ఇళ్లను నిర్మించుకున్నారు.



హిల్‌కాలనీలో విచారణ చేస్తున్న పెద్దవూర తహశీల్దార్ సైదులు గౌడ్

58 జీఓ ప్రకారం 943, 59 ప్రకారం 1,388 దరఖాస్తులు

58 జీఓ ప్రకారం 125గజలాలోపు ఇళ్లు ఉన్నట్లయితే ఎలాంటి రుసుము లేకుండా ఇంటి యజమానికి ప్రభుత్వం ఎలాంటి ఖర్చులు లేకుండా రిజిస్ట్రేషన్ చేస్తుంది. 59జీఓ ప్రకారం 125గజాలపైన ఉన్న నివాసితులకు ఆయాప్రాంతాల్లో భూములకు ఉన్న రేట్లను అనుసరించి రేటు చెల్లించిన వారికే రిజిస్ట్రేషన్ చేస్తుంది. అయితే మొదటి దఫాలో2 జూన్ 2014కంటే ముందు ఇళ్లలో నివాసమున్నవారికి దరఖాస్తు చేసుకుంటే వారికి ప్రభుత్వం రిజిస్ట్రేషన్ చేసింది. చాలామంది నివాసితులు ఆ సమయంలో దరఖాస్తు చేసుకోకపోవడం 2014కంటే ముందున్నట్లు నిరూపించుకునేందుకు సరైన ఆధారాలు లేకపోవడంతో తెలంగాణలో రాష్ట్రవ్యాప్తంగా కొద్దిమందే అర్హులయ్యారు. ప్రభుత్వం మరోసారి అవకాశం ఇచ్చింది. దీంతో చాలామంది దరఖాస్తు చేసుకున్నారు. నందికొండలో 58జీఓ ప్రకారం 943మంది 59ప్రకారం 1,388మంది దరఖాస్తుసుకున్నారు. వీరందరికీ క్రమబద్ధీకరించడం వల్ల 59జీఓ ప్రకారం ప్రభుత్వానికి కోట్లలో ఆదాయం వస్తుంది. 58జీవో ప్రకారం క్రమబద్ధీకరించడం వల్ల పేదలు ఇంటి యజమానులు అవుతారు. అనంతరం నందికొండ మున్సిపాలిటీకి ఇంటి టాక్స్‌లతో ఆదాయం వస్తుంది. క్రమబద్ధీకరించకపోవడంతో వల్ల తమ కబ్జాలో ఉన్న ఇళ్లను, స్థలాలను వదిలివెళ్లరు పైగా ప్రభుత్వానికి వచ్చేది ఏమీ ఉండదు.

జీఓల ప్రకారం..

58, 59 జీఓలలో ఇళ్లలో జూన్ 2, 2020 కంటే ముందునుంచి నివాసమున్నట్లు స్థలాలు కబ్జాలో ఉన్నట్లు నిరూపించుకోవాల్సి ఉంటుంది. ఎన్నెస్పీ అధికారులు ఇచ్చిన అలాట్‌మెంట్ ఆర్డర్ ఉండాలని ఎక్కడా లేదు. కాకుంటే ఆ ఇంట్లో అప్పటి నుంచి ఉంటున్నట్లు చూయించుకునేందుకు ఒక ఆధారం ఉండాలి. విద్యుత్ బిల్లు కూడా ఆధారమే అవుతుంది.

ఇళ్లను క్రమబద్ధీకరించాలి



యాభై ఏళ్లుగా ఇళ్లలో నివాసముంటూ ఎన్నెస్పీకి ఇంటి అద్దెలు కడుతూ వచ్చారు. ఇళ్లు కూలిపోయే దశలో ఉన్నవాటిని మరమ్మతులు చేసుకోని ఉన్నారు. ఇక్కడి వారంతా నిరుపేదలే అయినందున దరఖాస్తు చేసుకున్న వారందరిని అర్హులుగా నిర్ధారిస్తూ ఇళ్లను, ఇంటి స్థలాలను క్రమబద్ధీకరించాలి.

– నాగార్జున, సీపీఎం నాయకులు

మధ్యవర్తులను సంప్రదించొద్దు



క్రమబద్ధీకరణకు దరఖాస్తు చేసుకున్న వారు ఎవరూ మధ్యవర్తులను ఆశ్రయించొద్దు. అర్జీదారులకు ఫోన్ చేసి మీ ఇళ్ల వద్దకే వచ్చి విచారణ చేసి సమాచారం తెలుసుకుంటాం. మీ దగ్గర ఉన్న ఆధారాలను చూయిస్తే చాలు. వాటి ప్రకారం తాము ఆన్‌లైన్‌లో నమోదు చేయిస్తాం.

– పెద్దవూర తహసీల్దార్ సైదులుగౌడ్

అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్‌ఎస్‌లో చేరిక

- సాగర్ ఎమ్మెల్యే భగత్

హాలియా : తెలంగాణ రాష్ట్రంలో బీఆర్‌ఎస్ పార్టీ చేపడుతున్న పలు అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. మాడుగులపల్లి మండలంలోని కన్నెకల్, గోపాలపురం గ్రామాలకు చెందిన పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు శనివారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నోముల భగత్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పార్టీలో చేరిన వారికి బీఆర్‌ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో కన్నెకల్ ఉప సర్పంచ్ గంటకంప వెంకన్న, తదితర కార్యకర్తలు ఉన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి కాంగ్రెస్ పార్టీకి చెందిన కార్యకర్తలంతా కలిసి బీఆర్‌ఎస్ పార్టీలో చేరడం సంతోషకరమన్నారు. కేసీఆర్ నాయకత్వాన్ని ప్రజలంతా కోరుకుంటున్నారని, నియోజకవర్గ ప్రజలందరూ బీఆర్‌ఎస్‌కు అండగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ ఏళ్ల పిచ్చిరెడ్డి, మండల నాయకులు పగిళ్ల సైదులు, సర్పంచ్ కాటేపల్లి వెంకన్న, ఆవుల వెంకన్న, గ్రామ శాఖ అధ్యక్షుడు కొండల్, నాయకులు గంగరాజు, సంద్రాల నాగరాజు, కన్నెబోయిన నాగరాజు, జాన్ కుమార్, డాకయ్య, సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పార్టీలో చేరుతున్న వారికి బీఆర్‌ఎస్ కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే భగత్

బహుజన రాజ్యాధికారమే ఎంసీపీఐయూ లక్ష్యం



సమావేశంలో మాట్లాడుతున్న ఎంసీపీఐ యూ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి

నాగార్జునసాగర్ : దేశంలో రాష్ట్రంలో వర్గ సామాజిక పోరాటాల నిర్మాణం ద్వారా బహుజన రాజ్యాధికారం సాధించడమే ఎంసీపీఐయూ లక్ష్యమని తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి పిలుపునిచ్చారు. స్థానిక విజయవిహార్‌లో నిర్వహిస్తున్న పార్టీ అనుబంధ ప్రజా సంఘాల ఉమ్మడి రాష్ట్ర కమిటీల సమావేశం వస్కుల మట్టయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశాలు రెండు రోజుల పాటు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మార్క్స్, అంబేడ్కర్, పూలే, సైద్ధాంతిక ఆలోచనలతో ఎం సీపీఐయూ పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. ఆ పోరాటాలతోనే దోపిడీ పెట్టుబడి దారి వ్యవస్థను విధ్వంసం చేయాలని పేర్కొన్నారు. ప్రజాకళల పరిరక్షణకు ప్రజాసాంస్కృతిక ఉద్యమాలను ఉధృతం చేయాలన్నారు. ఈ సమావేశంలో వివిధ ప్రజా సంఘాల రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు పెద్దారపు రమేశ్, గోనె కుమారస్వామి, వరికుప్పల వెంకన్న, వనం సుధాకర్, మంద రవి, కుండం సుకన్య, తుకారాంనాయక్, భూమయ్య, వస్కుల ఐదక్క, మైదానం శెట్టిరమేశ్, తడుం అనిల్‌కుమార్, నర్రప్రతాప్, గోపి తదితరులు పాల్గొన్నారు.

దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలు అమలు

- ఎమ్మెల్యే రవీంద్రకుమార్

దేవరకొండ : దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శనివారం 'మన ఊరు–మన ప్రభుత్వం – మన పథకాలు' కార్యక్రమంలో భాగంగా దేవరకొండ మండల పరిధిలోని అచ్చమ్మకుంటతండా, గన్యానాయక్‌తండా, సూర్యతండాల్లో రూ.20 లక్షల చొప్పున చేపట్టే అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. దేవరకొండ నియోజకవర్గ పరిధిలోని తండాలు, గ్రామపంచాయతీల్లో మౌలిక సదుపాయాల కల్పనకు తనవంతు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మారుపాకుల అరుణసురేష్‌గౌడ్, వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, టీవీఎస్.రెడ్డి, సర్పంచులు నేనావత్ బుజ్జికుమార్, నేనావత్ గోపాల్, శ్రీనునాయక్, నాయకులు లోచన్‌సింగ్, రవీందర్‌రెడ్డి, సైదులు, రేపాని ఇద్దయ్య, జైహింద్ రెడ్డి, సర్యా, బొడ్డుపల్లి కృష్ణ, తదితరులున్నారు.



గన్యానాయక్‌తండాలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్

మిషన్ భగీరథ కార్మికుల వేతనాలు పెంచాలి



గుర్రంపోడు: మాట్లాడుతున్న ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి

గుర్రంపోడు : మిషన్ భగీరథ కార్మికుల వేతనాలు పెంచకపోతే ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె తప్పదని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి అన్నారు. శనివారం గుర్రంపోడులో నిర్వహించిన మిషన్ భగీరథ కార్మికుల సమావేశంలో మాట్లాడారు. చాలీచాలని వేతనాలతో కార్మికులు తీవ్ర ఇబ్బందులపాలవుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు.

నూతన కమిటీ ఎన్నిక

మిషన్ భగీరథ మండల నూతన కమిటీ అధ్యక్షుడిగా కొండకింది శ్రీను, ఉపాధ్యక్షుడిగా ఏడుకొండలు, కార్యదర్శిగా కృష్ణయ్య, కోశాధికారిగా బి. సైదులును ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ మండల గౌరవ అధ్యక్షుడిగా లక్ష్మీపతి, మండల అధ్యక్షుడు షేక్ అమీర్, కార్మికులు సత్తయ్య,జయందేర్, ముత్తయ్య, అంజయ్య, కుమార్, దేవదాస్, మహేష్, లచ్చయ్య పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలి

దేవరకొండ : పెండింగ్‌లో ఉన్న మధ్యాహ్న భోజన కార్మికులు బిల్లులు వెంటనే చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు నూనె రామస్వామి డిమాండ్ చేశారు. శనివారం దేవరకొండలోని ఎమ్మార్సీ కార్యాలయం ఎదుట మధ్యాహ్న భోజన కార్మికులు చేపట్టిన సమ్మెకు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మద్దతు తెలిపి వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వెంకట్రాములు, జంగమ్మ, ఝాన్సీ, అలివేలు, యాదయ్య ధనలక్ష్మి, మంగమ్మ తదితరులున్నారు.

మిర్యాలగూడ టౌన్ : ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన ఏజెన్సీలకు పెండింగ్ బిల్లులు, పెంచిన వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ శనివారం మండల విద్యాశాఖ కార్యాలయంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కార్యాలయ సిబ్బందికి వినతి పత్రం అందజేశారు. ఎండీ సయీద్, నాయకులు గౌతమ్‌రెడ్డి, రాజేశ్వరీ, లక్ష్మమ్మ, సత్యావతి, గోవిందమ్మ పాల్గొన్నారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

దేవరకొండ : నిబంధనలకు విరుద్ధంగా తరలిస్తున్న 15క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సతీశ్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం. శనివారం ఉదయం దేవరకొండ మండలం ఇద్దంపల్లి నుంచి బొలెరో వాహనంలో 15క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని కల్వకుర్తికి తరలిస్తున్నారన్న సమాచారం మేరకు తనిఖీలు నిర్వహించి పట్టుకున్నట్లు ఆయన తెలిపారు.

108 వాహనంలో ప్రసవం



అంబులెన్స్‌లో బాలింతతో సిబ్బంది

తిరుమలగిరి(నాగార్జునసాగర్): 108 వాహనంలో గర్భిణి ప్రసవించింది. ఈ సంఘటన శనివారం మండల పరిధిలో చోటు చేసుకుంది. తిరుమలగిరి మండల కేంద్రానికి చెందిన అనుముల కోటేశ్వరికి శనివారం ఉదయం పురిటినొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు 108 వాహనానికి ఫోన్ చేశారు. ఆ వాహనంలో ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో పురిటినొప్పులు అధికం అవడంతో టెక్నీషియన్ గోవర్ధన్, పైలెట్ శ్రీను సాయంతో అంబులెన్స్‌లోనే ప్రసవం చేశారు. గర్భిణీ పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. తల్లిబిడ్డ ఇద్దరు క్షేమంగా ఉన్నట్లు తెలిపారు. తదుపరి వైద్య పరీక్షల కోసం నాగార్జునసాగర్ కమలానెహ్రూ ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అంబులెన్స్ సిబ్బందిని కోటేశ్వరీ కుటుంబ సభ్యులు అభినందించారు.

సమష్టి కృషితోనే అభివృద్ధి సాధ్యం



సభలో మాట్లాడుతున్న ఎంపీపీ పేర్ల సుమతిపురుషోత్తం

హాలియా : అధికారులు, ప్రజాప్రతినిధులు సమష్టితో పనిచేసినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని అనుముల మండల ఎంపీపీ పేర్ల సుమతిపురుషోత్తం అన్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పేర్ల సుమతి పురుషోత్తం అధ్యక్షతన అనుముల మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సర్పంచ్‌లు, కొంత మంది అధికారులు గైర్హాజర్ కావడంతో సమావేశం మొక్కుబడిగా సాగింది. 21 మంది సర్పంచ్‌లకుగాను ఇద్దరు మాత్రమే హాజరయ్యారు. ఇక అధికారులు అయితే మూడు నెలలకొకసారి నిర్వహించే సమావేశానికి పూర్తి స్థాయిలో సన్నద్ధమై రావడం లేదని ప్రజా ప్రతినిధులు ఆరోపించారు. ఈ సమావేశానికి హాజరైన వివిధ శాఖల అధికారులు మొక్కుబడిగా తమ నివేదికలు చదివి అత్యవసరమైన పని ఉన్నవాళ్లలా సమావేశ మందిరాన్ని వదిలి వెళ్లిపోయారు. ఈసందర్భంగా ఎంపీపీ పేర్ల సుమతిపురుషోత్తం మాట్లాడుతూ ప్రస్తుతం వర్ష కాలం సీజన్ కావడంతో గ్రామాల్లో పారిశుధ్య పనులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీఓ లక్ష్మి, వైస్ ఎంపీపీ అరుణసత్యనారాయణరెడ్డి, సూపరింటెండెంట్ సమ్మద్, ఎంఈఓ బాలునాయక్, విద్యుత్ ఏఈ బాలు, పంచాయతీరాజ్ ఏఈ సాయి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నరేష్, సీడీపీఓ పద్మావతి, ఏపీఓ శ్యామలా, ఏపీఎం సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ఉన్నారు.

ఉత్తమ హెచ్‌ఎంకు సన్మానం

పెద్దవూర : మండంలోని పోతునూరు ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల హెచ్‌ఎం బాణావత్ సక్కునాయక్‌కు తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జిల్లా ఉత్తమ హెచ్‌ఎం అవార్డు లభించింది. గ్రామస్తులతో మమేకమై పాఠశాల అభివృద్ధికి పాటుపడటం, విద్యార్థుల సంఖ్య పెంపుదలకు కృషి చేసినందుకు ఆయన అవార్డు లభించింది. ఈ సందర్భంగా శనివారం సక్రునాయక్‌ను గ్రామస్తులు శాలువాలు, పూలమాలతో సత్కరించి, జ్ఞాపికను అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు గునమోని జంగయ్య, పాదిళ్ల నర్సింహ, ఎంపీటీసీ తరి లక్ష్మమ్మవెంకటయ్య, ఉప సర్పంచ్ పెండ్యాల లక్ష్మమ్మజనార్దన్‌రావు, మాజీ ఎంపీటీసీ వెంకటేశ్వర్ రావు, కొండల్‌రావు, మార్కెట్ డైరెక్టర్ పాదిళ్ల శ్రీను, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, యాదగిరి, సైదులు, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



హె చ్‌ఎం సక్రునాయక్‌ను సన్మానిస్తున్న గ్రామస్తులు

భిక్షాటన చేస్తూ పంచాయతీ కార్మికుల నిరసన

పెద్దవూర : తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని పదిరోజులుగా మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో జీపీ కార్మికులు నిరవధిక సమ్మె చేపడుతున్నారు. పదో రోజైన శనివారం మండల కేంద్రంలోని జడ్చర్ల–కోదాడ జాతీయ రహదారిపై డప్పులు కొట్టుకుంటూ భిక్షాటన చేపట్టారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు కె.మంగారెడ్డి, కార్యదర్శి ఊరె ప్రభాకర్, నాయకులు రమావత్ శ్రీను, పాల్తీ రాజారావు, కృష్ణ, వెంకటయ్య, యాదమ్మ, చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిడమనూరు : గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె శనివారం పదో రోజుకు చేరుకుంది. తమ న్యాయమైన డిమాండ్ల సాధనకు గ్రామ పంచాయతీ సిబ్బంది సమ్మె చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మిక సంఘం నాయకులు కోటేశ్వర రావు, సత్యనారాయణ, విజయ్, పుల్లయ్య, కృష్ణ, లింగయ్య, నరసింహ, భాగ్యమ్మ, వెంకటమ్మ, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

గుర్రంపోడు : తమ డిమాండ్ల సాధనకు ఆందోళనలో భాగంగా మండలకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట గ్రామపంచాయతీ కార్మికుల నిరవధిక సమ్మె శనివారం పదోరోజుకు చేరింది. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పంచాయతీ కార్మికులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికులు పాలడుగు సుధాకర్, ఆర్. కోటేష్, నరసింహ, బసవయ్య, నరేష్,సర్వయ్య తదితరులు పాల్గొన్నారు.



పెద్దవూరలో భిక్షాటన చేస్తున్న పంచాయతీ కార్మికులు

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

చింతపల్లి : రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మునుగోడు మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు కోరారు. శనివారం మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెకు ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి శేఖరాచారి, కార్మికులు సైదులు, జంగయ్య, యాదయ్య, లింగమ్మ, వెంకటమ్మ, శ్రీకాంత్ తదితరలు పాల్గొన్నారు.



చింతపల్లి : మాట్లాడుతున్న యాదగిరిరావు

మాడుగులపల్లి : తమ న్యాయ డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ పంచాయతీ కార్మికులు మండల కేంద్రంలో చేపట్టిన నిరవధిక సమ్మె శనివారం పదో రోజు కొనసాగింది. ఈ సందర్భంగా సమ్మెకు మిర్యాలగూడ నియోజకవర్గ బీఎస్పీ ఇన్‌చార్జి కోట క్రాంతి కుమార్ సంఘీభావం ప్రకటించి మాట్లాడారు. కార్మికులకు కనీస వేతనం రూ. 19 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈఎస్ఐ, పీఎఫ్, బీమా సౌకర్యం కల్పించి, మల్టీపర్పస్ విధానాన్ని తొలగించాలని కోరారు. కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు పుట్టల దినేష్, షేక్ గాలీబ్, నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సౌకర్యాలు సద్వినియోగం చేసుకోవాలి

అడవిదేవులపల్లి : విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తునన సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాని పలువురు ఉపాధ్యాయులు కోరారు. శనివారం మండలంలోని మొల్కచర్ల ప్రాథమిక పాఠశాలలో పీటీఏ సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్రాం నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యంలో నాణ్యమైన విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. గురుకులాల ప్రవేశ పరీక్షలకు ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయులు గోపి, రమాదేవి, విజయలక్ష్మి, ప్రదీప్, కృష్ణయ్య, వీరేష్, ఏసు తదితరులున్నారు.

లహరిరెడ్డికి ప్రముఖుల నివాళి

నిడమనూరు : మండలంలోని తుమ్మడం గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ యడవెల్లి రంగశాయి రెడ్డి కోడలు లహరి రెడ్డి మృతదేహాన్ని పలువురు ప్రముఖులు శనివారం సందర్శించి నివాళులర్పించారు. వల్లభరెడ్డి సతీమణి లహరిరెడ్డి (28) శుక్రవారం ఉదయం హైదరాబాద్‌లో గుండెపోటుతో మృతి చెందింది. డిండి మండలం నేరేడుగొమ్ము గ్రామానికి చెందిన లహరిరెడ్డి, యడవెల్లి వల్లభరెడ్డిలకు 2022 ఏప్రిల్‌లో వివాహం జరిగింది. వివాహం జరిగిన 15నెలలకే లహరిరెడ్డి మృతి చెందడంతో రంగశాయిరెడ్డి కుటుంబంలో, గ్రామంలో విషాదం నెలకొంది. శుక్రవారం రాత్రి లహరి మృతదేహాన్ని మండలంలోని తుమ్మడం గ్రామానికి తీసుకువచ్చారు. శనివారం ఉదయం లహరిరెడ్డి మృతదేహాన్ని సందర్శించిన ప్రముఖులు, రంగశాయి రెడ్డి, వల్లభరెడ్డిలను పరామర్శించి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. సంతాపం తెలపినవారిలో శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఎంపీ బడుగులలింగయ్య యాదవ్, ఎమ్మెల్యే నోముల భగత్, ఎంఎల్‌సీ ఎంసీ కోటిరెడ్డి, మాజీ సీఎల్‌పీ నేత కుందూరు జానారెడ్డి, కుందూరు జైవీర్‌రెడ్డి, డీఎస్పీ నూకల వేణుగోపాల్ రెడ్డి, మన్నెం రంజిత్ యాదవ్, కేవీ రామారావు, విరిగినేని అంజయ్య, యడవెల్లి విజయేందర్ రెడ్డి, కర్నాటి లింగారెడ్డి, నల్లమోతు సిద్ధార్థ, అంకతి వెంకటరమణ, కట్టెబోయిన గురువయ్య, మండలంలోని వివిధ పార్టీలకు చెందిన నాయకులు, ప్రజాప్రతినిధులు ఉన్నారు. శనివారం సాయంత్రం 4గంటల ప్రాంతంలో అశ్రునయనాల మధ్య లహరిరెడ్డి అంత్యక్రియలు నిర్వహించారు.

ఎన్‌సీసీ కేడెట్లకు సర్టిఫికెట్లు ప్రదానం

నాగార్జునసాగర్ : మహాత్మా జ్యోతిరావుపూలే రాష్ట్ర వెనుకబడిన తరగతుల గురుకుల పాఠశాలలో ఎన్‌సీసీలో రెండేళ్లు పూర్తిచేసుకుని ఉత్తీర్ణులైన కేడెట్లకు ఆ పాఠశాల ప్రిన్సిపాల్ రజనీకాంత్ సర్టిఫికెట్లు శనివారం ప్రదానం చేశారు. 31తెలంగాణ ఎన్‌సీసీ బెటాలియన్ నల్లగొండ అధికారులు నాయబ్ సుబేదార్ సోహన్‌లాల్, హవల్దార్ డీ.సీ.నాయుడు, హవల్దార్ మాన్ ఆధ్వర్యంలో జూనియర్ కేడెట్లను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎన్‌సీసీ అధికారులు వెంకటేశం, మహేశ్, ఏటీపీ రమేశ్ తదితరులు పాల్గొన్నారు.



సర్టిఫికెట్స్ ప్రదానం చేస్తున్న ప్రిన్సిపాల్

దాతల సహకారం అభినందనీయం



తిరుమలగిరి : అల్వాల పాఠశాలకు బీరువా, కుర్చీలను అందజేస్తున్న హుస్సేన్

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : ప్రభుత్వ పాఠశాలలకు దాతలు చేస్తున్న సహకారం అభినందనీయమని అల్వాల ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాపోలు పరమేష్ అన్నారు. శనివారం మిర్యాలగూడ పట్టణానికి చెందిన ఎస్ఆర్ఐ షేక్ హుస్సేన్ ఆ పాఠశాలకు రూ.15వేలు విలువ చేసే బీరువా, కుర్చీలను అందజేశారు. ఈ సందర్భంగా హుస్సేన్ మాట్లాడారు. మునుముందు పాఠశాల అభివృద్ధికి తన వంతు సహకారం అందించనున్నట్లు తెలిపారు. నంతరం ఆయనను పాఠశాల ఉపాధ్యాయ బృందం శాలువాతో ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తురుమునగోని జ్యోతి, పాపని బాలకృష్ణ, విజయలక్ష్మీ, లింగమ్మ తదితరులు పాల్గొన్నారు.

నోటు బుక్స్, ఆట వస్తువుల పంపిణీ

కొండమల్లేపల్లి : మండలంలోని దోనియాల ప్రాథమిక పాఠశాలలో శనివారం విద్యార్థులకు రూ.10వేల విలువైన నోట్ బుక్స్, ఆట వస్తువులను దాతలు బండారు కళ, బండారు జయరామ్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం దొడ్డి సుధాకర్, సింధు, అక్షయ తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని కొల్‌ముంతలపహాడ్ అంగన్‌వాడీ కేంద్రంలో వెంకటయ్య, రాజేశ్వరి దంపతుల కుమారుడుకి అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు.